



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 3, జూలై, 2025




# సారూ... మీ షేర్ ఎంత..?

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని విజయ కాలనీ, తాటిగుంపు మధ్యలో 117 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా ఆక్రమణలు జరుగుతున్నా చర్యలు తీసుకోవలసిన తహసిల్దార్ ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుండడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆక్రమణదారులతో తహసిల్దార్ లాలూచీ పడ్డారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కాకుంటే వారికి ఇచ్చిన భూమి ఎక్కడుందో తెల్చాడానికి రెవిన్యూ అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ ప్రాంతంలో సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని సిపిఐ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా తహసిల్దార్ తనకేమీ పట్టనట్టు ఉండడంతో కబ్జా చేసిన వారినుంచి మామూళ్లు తీసుకుని చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారనే ప్రజల ఆరోపణలకు బలం చేకూరుతుంది.



వివరాలు 2లో..

- కబ్జాలు వైపు కన్నెత్తి చూడని అధికారులు.. !
- ఆక్రమణలకు అధికారుల అండదండలు..?
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని తహసిల్దార్
- ఒక ఇంటి స్థలం ఉన్నవారికే మరొక స్థలం కావాలట.. !
- ఆక్రమణల్లో చక్రం తిప్పుతున్నది ఎవరు?



## ఖమ్మం రూరల్ మండల/ ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మీ అందరి ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సంవత్సరంన్నర పూర్తి చేసుకుంది.
- ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం..
- పేదవారి కోరిక తీర్చాలనే ఆలోచన తోనే ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోంది
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఆనాటి ప్రభుత్వం చేసిన కొన్ని మంచి కార్యక్రమాల తో పాటు కొత్త కార్యక్రమాలు ఇందిరమ్మ ప్రభుత్వం లో ఆమలు చేస్తున్నామ్..
- ఇందిరమ్మ ప్రభుత్వం లో రూ. 12 వేలు రైతు భరోసా ఇస్తున్నాం
- రైతు భరోసాను 9 రోజుల్లోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమచేశాం
- ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు చేయాల్సి ఉంది..
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం..
- ప్రజల దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వం కి ఎప్పుడూ ఉండాలి

వివరాలు 6లో..


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

**విలేకరులు కావలెను**

ఖమ్మంజిల్లాలో ని మండలాల నుండి రూరర్ రిపోర్టల్ కావలెను..

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525




## నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల
- రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

7లో

# సారూ... మీ షేర్ ఎంత?

మొదటి పేజీ తరువాయి



2021లో మేజర్ పంచాయతీ వైకుంఠ ధామం పక్కనే ఉన్న భూమి తమకు కేటాయించిందేనంటూ విజయకాలనీకి చెందిన 28 మంది గిరిజనులు పోరాటం చేసి వారికి ఇచ్చిన పట్టాల్లో ఉన్న భూమి ఎక్కడుందో రెవెన్యూ అధికారులు చూపించకపోవడంతో వైకుంఠ ధామం పక్కనే ఉన్న భూమిని అనధికారికంగా పంచుకుని సాగుచేసుకుంటున్నారు. ప్రస్తుతం 28మంది గిరిజనులకు ఇచ్చిన భూమి ఇదేనంటూ మరొక భూమిలో పాకలు వేసి ఆ భూమిని కూడా ఆక్రమించారు. అయినప్పటికీ రెవిన్యూ అధికారులు మౌనం ఎందుకు వీడడం లేదనేది పెద్ద ప్రశ్నగా మారింది..ఎన్ని పిర్యాదులు వస్తున్నప్పటికీ కనీసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి..ఓ వైపు ప్రభుత్వ భూములను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పోర్టల్ అక్రమ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ భూములకు రక్షణగా ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ఒకటి యోచిస్తే ఇక్కడ పని చేసే రెవిన్యూ అధికారులు మరోటి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కళ్లముందే ఎకరాలకు ఎకరాల భూమిని కబ్జా చేసినప్పటికీ నోరు విప్పడం లేదు. ఒక వేళ నిజంగా గతంలో ఆ భూమి వారికి ఇచ్చినదే అయితే అదే స్పష్టం చెయ్యొచ్చు కదా .. ఒకవేళ వారికి ఇవ్వలేదు అనుకుంటే ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ ఆస్థిని కాపాడాలి కద అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఇన్నాళ్లు లేనిది ఇప్పుడే ఎందుకు గుర్తొచ్చింది?

ప్రభుత్వ తమకు ఇచ్చిన భూమి అని చెప్పుకుంటూ ఒకచోట భూమిని అనధికారికంగా పంచుకుని సాగు చేసుకుంటున్న వ్యక్తులకు ఇన్నాళ్లూ లేనిది ఇప్పుడే పాకలు వెయ్యాలని ఎందుకు గుర్తొచ్చింది అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒకవేళ తమ దగ్గర పట్టాల లాంటి పకడ్బంది ఆధారాలు ఉన్నప్పుడు ఇప్పుడు జెండాలు పాతి హడావుడి చెయ్యడం ఏంటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..ఓ ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించిన భూమిని సాగు చేసుకుంటున్నామని చెప్పుకుంటూనే మరోచోట భూములు ఆక్రమించుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొత్త ఆక్రమణలు కాపాడుకోవడానికి చీకటి రాజకీయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వారి రాజకీయంలో భాగంగానే అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆక్రమణ దారులకు కొన్ని రాజకీయ శక్తులు అండగా ఉన్నట్లు వినికిడి. సదరు రాజకీయ శక్తుల కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకే పేద గిరిజనులను మభ్యపెట్టి ముందు పెడుతున్నారని వినికిడి. సామాన్యులకు ఓ న్యాయం పార్టీ నాయకులకు మరో న్యాయమా? అంటూ సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్డీవో జిల్లా కలెక్టర్ స్పందించి విజయ కాలనీ ,తాటిగుంపు మధ్యలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణల లెక్క తేల్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పసికందు మృతి





### డాక్టర్ నిర్లక్ష్యం వహించారంటూ బంధువుల ఆరోపణ

### ఆరోపణలు ఖండించిన వైద్యులు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పురిటి నొప్పులతో వచ్చిన కరుణ (23) అనే గర్భిణికి పసికందు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటనపై బంధువులు వైద్యుల నిర్లక్ష్యాన్ని ఆరోపిస్తున్నారు. గర్భిణి బాబాయ్ వజ్జా లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో అక్కడ వైద్యులు కరుణకు సాధారణ ప్రసవం కోసం వ్యాయామాలు చేయించారని తెలిపారు. పురిటి నొప్పులు తీవ్రమైనప్పటికీ ఆపరేషన్ చేయమని ప్రాధేయపడ్డానని అయిన వైద్యులు అంగీకరించలేదని ఆరోపించారు. మధ్యాహ్నం 1 గంటకు బిడ్డ గుండె చప్పుడు ఆగిపోవడంతో ఆపరేషన్ చేశారని, అప్పటికే ఉమ్మనీరు మింగి, పేగు మెడకు చుట్టుకోవడం వల్ల బిడ్డ చనిపోయిందని తెలిపారు. ఇది వైద్య సిబ్బంది నిర్లక్ష్యమేనని బంధువులు ఆరోపిస్తున్నారు.

### ఆరోపణలు ఖండించిన వైద్యులు

అయితే, ఆసుపత్రిలోని గైనకాలజిస్ట్ డాక్టర్ అనూష ఈ ఆరోపణలను ఖండించారు. ఉదయం పరీక్షించినప్పుడు తల్లి, బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నారని, సాధారణ ప్రసవం కోసమే ప్రయత్నించామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిడ్డ గుండె చప్పుడులో తేడాను గుర్తించి వెంటనే ఆపరేషన్ చేశామని, కానీ పేగు మెడకు చుట్టుకోవడం వల్లే ఊపిరాడక బిడ్డ మరణించిందని, ఇది వైద్యుల నిర్లక్ష్యం కాదని ఆమె స్పష్టం చేశారు.

# భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదే

### ప్రజా పోరాటాల తోనే సమస్యలు పరిష్కారానికి మార్గం

### గ్రామ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలి

### ఈనెల 9న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపు




**ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఎం రాజాకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ నిర్మాణం–పని పద్దతులు అనే అంశంపై అన్నవరపు కనకయ్య క్లాసు భోదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి ప్రజా పోరాటాలతో పార్టీ ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరిచి ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కులపైన లౌకిక ప్రజాస్వామ్యాం మీద దాడికి ప్రయత్నిస్తుందని మోడీ ప్రభుత్వం గద్దె దించే వరకు పోరుకు సిద్ధం అవ్వాలన్నారు. దేశంలో కులాల,మతాల మధ్య మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను ఖండించాలని డిమాండ్ చేశారు. అడవులను ఖనిజా సంపద పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళ కొడుతుందని మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండాకట్టాలన్నారు. టైగర్ జోన్ పేరుతో అదివాసీలను ఆదివాసీ గ్రామలను అడవి కి దూరం చేసే కుట్ర మానుకోకపోతే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ,పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు పరిష్కారించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గ్రామ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మండల నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా, గౌరీ నాగేశ్వరరావు,పాయం అమల, సోయం కృష్ణ, అనసూర్య,గోపగాని లక్ష్మీనరసయ్య, బైరు ప్రసాద్,సోయం కృష్ణ, కోంద్రు రాఘవయ్య, చేడే పద్మావతి, శ్రీరాములు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం మండలంలో ఓపెన్ స్కూల్ ప్రారంభం

### కోఆర్డినేటర్ మంజుల



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా తెలంగాణ సార్వత్రిక విద్యా విధానం (ఓపెన్ స్కూల్) ప్రవేశ పెట్టినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ జి మంజుల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుటకు కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం నుండి ఓపెన్ స్కూల్ ప్రారంభం అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. కావున చదువు మధ్యలో ఆపేసిన, రెగ్యులర్ గా పాఠశాలలకు వెళ్లలేని వారికోసం తెలంగాణ సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్నాయన్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాలలో ఓపెన్ స్కూల్, ఇంటర్మీడియట్ విద్య లో ఉత్తీర్ణత పొందుటకు ఉన్నత చదువులకు పదోన్నతులు ఉద్యోగాలలో ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఓపెన్ స్కూల్, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందుటకు సర్టిఫికెట్ తో పదవ తరగతి చదువుకునేవారు టిసి బర్త్ సర్టిఫికెట్ కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు పాస్ ఫోటో, ఇంటర్మీడియట్ చదువుకునే వారు పదవ తరగతి మార్కుల పట్టిక కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ సర్టిఫికెట్ పాస్ ఫోటో లతో కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు ను బిజెపి టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాతిరామ్ నాయక్ మంగళవారం హైదరాబాద్ లోని సాగర్ రోడ్ శ్రీ వేద కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు జిల్లాలకు శ్రీనివాసరావు, ధరావతు బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు గాంధీ నాయక్, శంభు నాయక్ తదితరులు ఉన్నారు.

# 2వ రోజుకు చేరుకున్న సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు




**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** సిపిఎం పార్టీ మండల స్థాయి సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించారు. క్లాస్ టీచర్ గా సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ నెంబర్ కొక్కెరపాటి పుల్లయ్య, పార్టీ నిర్మాణం సభ్యుల పని పద్ధతులు తక్షణ కర్తవ్యాలు సభ్యులకు బోధించారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తలు వర్గ దృక్పథం కలిగి ఉండాలన్నారు. నిరంతరం అధ్యయనం ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యవర్గ దోరణలు పెడ తోరణాలు తిప్పి కొట్టాలన్నారు. సమాజంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుంటూనే పార్టీ పద్ధతులకు అనుగుణంగా అన్వయించుకోవాలన్నారు. భారతదేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవ సాధనకు కార్మిక కర్షక ఐక్యతతో వర్గ పోరాటాలు నిర్వహించాలన్నారు. పార్టీలో సభ్యులుగా కొనసాగుతూ ప్రజా సంఘాల లో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా సీనియర్ నాయకుడు దొడ్డ లక్ష్మీనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, మోరంపూడి కేశవరావు, కొలిక్కిపోగు శ్రీనివాసరావు, కొప్పుల శ్రీనివాసరావు, ఎస్ కే జాన్ పాషా, సిహెచ్ బ్రహ్మయ్య, కొండారు ఎల్లమంద, ఎంద్రాతి అప్పారావు, మొరంపుడి రామ్మోహన్రావు, పార్వతిని కాంతారావు, తంగెళ్ళమూడి రమేష్, మురహరి రఘు, పెనుబల్లి లక్ష్మణరావు, మళ్ళా సత్యం, ఎంద్రాతి సత్యనారాయణ, ఉసికెల రామకృష్ణ, బ్రహ్మం రామారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న తాటి



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామంలో కోర్స వెంకటేష్ దొర–మణి దంపతుల కుమార్తె దివ్యశ్రీ ఓణీల అలంకరణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు.

# బాల బాలికలను పనిలో పెట్టుకోవద్దు

**ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జ్ ఎస్సై సూర్య**



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)** – బావి భారత పౌరులుగా ఎదిగే బాల బాలికలను పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు తప్పవని ఇల్లందు సబ్ డివిజన్ ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జ్, ఎస్ఐ సూర్య హెచ్చరించారు. తల్లిదండ్రుల అజ్ఞానం మూలంగా వారి పిల్లలను కూడా అదే విధంగా తయారుచేసి పనులకు పంపాలన్న ఆలోచనలకు స్వస్తి పలకాలని అయన కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీధి బాలలు, బాల కార్మికులను గుర్తించి వారిని విముక్తి చేస్తామన్నారు. చిన్నచితిక పనులు చేసే తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించలేక పనుల్లో పెడుతున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో చేర్పించే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాల బాలికలను పనులలో పెట్టుకొని వెట్టిచాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తారన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ టీంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ అధికారులు ఉంటారని తెలిపారు.

# ఈ నెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, డి ప్రసాద్, భవన నిర్మాణం జిల్లా ప్రధాన కార్యదర్శి రావు ఉపేందర్ రావులు బుధవారము పిలుపునిచ్చారు. 44 లేబర్ చట్టాలను రద్దుచేసి ,నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి, కార్మికుల హక్కులను కాలు రాస్తున్నారని, దేశంలో అత్యంత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ,వ్యవస్థను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస హక్కులను కల్పించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్,ఈఎస్ఐ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,ఐఎఫ్టియు నాయకులు వెంకన్న, వీరస్వామి, వినోద్ ,రాజు, కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**ఎంపీడీఓకు వినతి పత్రం అందజేత**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ ఏఐటీయూసి మండల కార్యదర్శి బెజవాడ రాము, భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ ఆధ్వర్యంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి రవీంద్రా రెడ్డికు మండల పంచాయతీ అధికారి రామారావుకు, సమస్యలతో కూడిన వినతీ పత్రాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా బెజవాడ రాము మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు అందక పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నిత్యం గ్రామపంచాయతీలలో పారిశుధ్యానికి శ్రమిస్తూ సమయానికి జీతాలు లేక ఆకలి కేకలతో అలమటిస్తున్న పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పద్దం భాస్కరరావు, చిన్న, ముత్యాలరావు, బాబు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చునని,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు.విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో 08744 -241950 లేదా ఆర్డీవో కార్యాలయాల్లో 08743 – 232444 ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేయండి**

**: ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్)**– ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందన్నారు. కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, పరీవాహక ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం, ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున అనునిత్యం అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి





**జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి స్పందన..**

**వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**అన్నపురెడ్డిపల్లి/ చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– వానాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు అపరిమితంగా ఉండాలని, అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన అన్నారు. బుధవారం ఆమె అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట, చండ్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం, దామర్లచర్ల లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ నీటి నిలువ ప్రాంతాలలో లార్వ వృద్ధి చెందుతుందని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం చండ్రుగొండ మండల ఆరోగ్య కేంద్రాని సందర్శించి ల్యాబ్ రికార్డును పరిశీలించి టెక్నీషియన్ కు ప్రస్తుత సీజన్కు అనుగుణంగా వేరువేరుగా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంలో ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి కనీసం వారానికి ఒక్కసారైనా వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించాలని, వర్షాలు కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా ఇంటిలో జ్వరంతో బాధపడుతున్న వారికి వెంటనే వైద్యం చేయాలన్నారు. ఇంటి పరిసరాలలో లార్వా అభివృద్ధి చెందిత వచ్చే వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, గురించి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి కుమార స్వామి,ఎర్రగుంట, చండ్రుగొండ ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రియాంక, తనూజ , వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న తూర్పు గూడెం వాగు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– ఎడతెరపు లేని వర్షాలకు టేకులపల్లి మండలం ప్రేగళ్ల పాడు పంచాయితీ పరిధిలోగల తూర్పు గూడెం వద్ద వాగు బుధవారం ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రవహిస్తుండడంతో అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులు, సుజాతనగర్, జూలూరుపాడు అటువైపుగా ప్రయాణించేవారు వేరే మార్గాల ద్వారా వెళుతున్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణమార్గాలు, సులభం చేసుకోవాలని, మండలంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో, వాగులు, వంకలు ప్రవహించడంతో ప్రజలు రాకపోకలను, తగ్గించి ఇళ్లలోంచి



అత్యవసరం ఉంటేనే బయటికి రావాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

# మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు

### గుండాల సి.ఐ.రవీందర్



**గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)-** అభివృద్ధిని అడ్డుకుంటున్న నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల సీఐ రవీందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెన్నెలబైలు, సర్వాపురం, చీమలగూడెం గ్రామాలలో గుండాల సీఐ రవీందర్, గుండాల యస్.ఐ. సైదా రవూఫ్, కొమరారం యస్.ఐ.నాగుల్ మీరా ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసుల కు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్తులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధాంతరం చేసుకోవద్దని సూచించారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెలబైలు గ్రామంలోని యువతకు గుండాల సి.ఐ.రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా వాలీబాల్ కిట్లును అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండాల, కొమరారం పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా గుంత...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రం నుండి అబ్బుగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ప్రమాదకరంగా ఉంది. గ్రామం నుండి డ్రైనేజీ నీరు కుమ్మరి కుంట(బతుకమ్మ చెరువు) కు వెళ్లేందుకు నిర్మించిన కల్వర్టు కుంగిపోవటంతో రోడ్డు పగిలిపోయి రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఆ కల్వర్టు సమీపంలోనే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్నపిల్లల ప్రైవేట్ పాఠశాల ఉన్నది. దేవాలయానికి, ప్రైవేట్ పాఠశాలకు వచ్చేవారు గుంతలలో పడే ప్రమాదం ఉంది. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ రహదారి ద్వారా జిల్లా కేంద్రానికి నిత్యం వందల వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. ఈ గుంతలు పడి నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాహనదారులు ప్రజలు ప్రమాదాల బారిన పడకముందే గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సూర్య దినపత్రిక రోడ్డు భద్రత ఏఈ ని వివరణ కోరగా ప్రతిరోజు వర్షాలు పడుతున్నాయని, వర్షాలు తగ్గిన తర్వాత తాత్కాలిక పనులు చేపడతామని, శాశ్వత పరిష్కారం కోసం నూతన కల్వర్టు నిర్మాణం కొరకు ప్రతిపాదన పంపించామన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని జాగ్రత్తలు పాటించాలి

**ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరిన్ని అవగాహన కార్యక్రమాలు**

**ట్రాఫిక్ సమస్యలకు తమ దృష్టికి తీసుకురండి**

**అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి**



**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక ప్రాంతాలల్లో ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తించమని, రోడ్డు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తాము తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామాలలో ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా వాహనాల రాకపోకలు కనపడకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించామన్నారు. అశ్వారావుపేట పట్టణంలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు ఉన్నా, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకొని వాటిని పరిష్కరిస్తామని సిఐ నాగరాజు రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరిన్ని చర్యలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించా మని ఇంకా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం, అతి విశ్వాసం పనికిరాదన్నారు. కుటుంబ సభ్యులను గుర్తించుకొని వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండదన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా అతి వేగం, ఓవర్ లోడ్, అజాగ్రతతో ప్రమాదాలు మరింత సంభవిస్తున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వ్యక్తులు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ ప్రమాదాలు జరగడంతో పాటు చట్ట ప్రకారం నేరమని, అదే మైనర్ లు వాహనాలను నడప కూడదని తెలిపారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించామన్నారు.

# ఎంపి పర్యటనను విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులకు, ఆయా గ్రామాల్లో సమ్మేళన ఏర్పాట్లు చేసిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసిన పోలీస్ శాఖ అధికారులకు, కార్యక్రమాన్ని కవర్ చేసిన పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాలకు కెఓసీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని సింగరేణి అధికారులు తెలిపారు.రోజు 8,269 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, రెండు రోజులకు 16 వేల 538 టన్నులబొగ్గు ఉత్పత్తి , రోజుకు 38 క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు జరుగుతాయని, రెండు రోజులకు 76 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు జరగలేదని తెలిపారు. వర్షాలు కారణంగా బొగ్గు ఉత్పత్తి, ఓబి పనులు నిలిచి పోవడంతో సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లినట్లు వివరించారు.

# నేడు జరిగే ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 4వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ గురువారం పాల్వంచలో జరగనున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ తేలిపారు. మహాసభ జయప్రదం కొరకు బుధవారం స్థానిక చంద్రా రాజేశ్వరరావు భావన్‌లో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అజిత్ మాట్లాడుతూ ఆనాడు దేశ స్వాతంత్ర కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో అలుపెరగని పోరాటాలు చేస్తూ నిరంతరం విద్యారంగ సమస్యలపై రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు.ఈ నేపద్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జిల్లా 4వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మహాసభకి పెద్ద ఎత్తున విద్యార్థులు కదలి రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు ఆలోచించే విధంగా ఈ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ అజిత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, గుగులోత్ వంశీ నాయకులు వినయ్ రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కూర శ్రీధర్



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఫౌండర్ ప్రెసిడెంట్ కూర శ్రీధర్ బూడిది గడ్డలోని శ్రీ మహంకాళి దేవాలయంలో బుధవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కూర శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలలో దాదాపు 15 లక్షల 50 వేల మొక్కలు నాటి పంచడం జరిగిందని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి 2009 నుంచి ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో నాటుతూ ఉన్నట్లు తెలిపారు. ఉష్ణోగ్రతను కనీసం రెండు నుంచి మూడు డిగ్రీ అయినా తగ్గాలని ఈ బహుత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇది నిరంతరం ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సాయి, పూర్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీని పరామర్శించిన కాంగ్రెస్ యువజన నాయకుడు సుమంత్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన లకావత్ బాలాజీ ని బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు దుద్దుకూరి సుమంత్ పరామర్శించారు. బాలాజీ అనారోగ్యంతో కొన్ని రోజులుగా ఖమ్మం పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ ని పరామర్శించి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని సుమంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మైన్ డైమండ్ షో , నువా బై మైన్ డైమండ్స్ కలెక్షన్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ప్రపంచంలో అతి పెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో" మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన ఈ సంస్థ తమ ఖమ్మం షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించింది . ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు గా 42 డివిజన్ కార్పొరేటర్ పాకాల పాటి విజయనిర్మల డాక్టర్ విజయ నిర్మల,డాక్టర్ రాధిక,డాక్టర్ శ్రావ్య హాజరయ్యారు. శ్రేయోభిలాషులు , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు . వినియోగదారులు ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు , వివాహ ఆభరణాలు , లైట్ వెయిట్ ఆభరణాలు , పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు.మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో 01 జూలై నుండి 07 జూలై 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు . వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చునని తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు అని తెలిపారు . ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర , ఏ ధర తక్కువ ఉంటే ఆధర చెల్లించే సదవకాశం ఉందన్నారు . ఈ డైమండ్ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందవచ్చునని, బంగారు ఆభరణాల , రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. వజ్రాభరణాల వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు పొందవచ్చునని తెలిపారు . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా , తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం వజ్రాలపై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్.యు. ఐ.డి.బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ.జీ.ఐ , జీ. ఐ.ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు , బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు . విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాల పాటి విజయ నిర్మల, డాక్టర్ రాధిక, డాక్టర్ శ్రావ్య , రజిత లు తెలిపారు . ఈ సందర్భంగా షో రూమ్ హెడ్ ఎం విష్ణు , అసిస్టెంట్ షో రూమ్ హెడ్ నిహాద్ , షోరూమ్ మేనేజర్ రామారావు లు మాట్లాడుతూ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ , నేడు 400కి పైగా షోరూములు , 14 హోల్ సేల్ యూనిట్లు , కార్యాలయాలు , డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం , ఆస్ట్రేలియా , కెనడా , యూకే , యూఎస్ఏ , మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నదని , ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచిందని , డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మలబార్ హెచ్ ఎన్ ఐ కస్తమర్లు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు.ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీఆర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ.... ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్ ని సన్మానించిన రేషన్ డీలర్లు



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల రేషన్ డీలర్ల సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకెళ్ల పాపారావు పర్చగాని తిరుపతిరావు బండి యాకుబ్ నాగేశ్వరరావు కిలారు గోపీచంద్ ఎస్.కె యాకుబ్ రామకోటేశ్వరరావు ఉప్పు గండ్ల నాగేశ్వరరావు పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కి మెమో జారీ

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

మండలంలోని జానకీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు కు బుధవారం సాయంత్రం డీఈవో సత్యనారాయణ మెమో జారీ చేశారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ జానకి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా హెచ్ఎం విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా డీఈవో నుంచి మెమో జారీ అయింది.

## ఏఐవైఎఫ్ నాయకుల ముందస్తు అరెస్ట్....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

హైదరాబాదులో (ఏఐవైఎఫ్) అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో బుధవారం జరిగే అమెరికా రాయబార కార్యాలయం ముట్టడిలో భాగంగా హైదరాబాద్ వెళ్లడానికి బయలుదేరిన కార్యకర్తలను చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అబ్బూరి మహేష్, మండల నాయకులు కనపర్తి సత్యనారాయణ, వడ్డె కిషోర్, కాంపెల్లి రమేష్ అరెస్టు చేశారు, చింతకాని హెడ్ కానిస్టేబుల్ హర్ష, కానిస్టేబుల్ కిషోర్ కుమార్, రాములు పాల్గొన్నారు

## బదిలీ పై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్ కు:- విశ్రాంత ఉద్యోగులు వీడ్కోలు



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా యస్ బీ.ఐ.లో ఖాతాదారులైన వైరా పెన్షనర్లకు ఆత్మీయులైన యస్ బీఐ. వైరా శాఖ మేనేజర్ .వెంకటరెడ్డి,బదిలీపై పాల్వంచ (కిన్నెరసాని) వెళ్తున్న సందర్భంగా వారికి వైరా పెన్షనర్లు ఘనంగా సత్కరించి వీడ్కోలుతెలియజేయనైనది .ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులుపైడిపల్లి సత్యనారాయణ, మండలబాధ్యులుసీ.హెచ్. యస్.వి.ప్రసాద్,జీ. సుబ్బయ్య,చల్లా కృష్ణారావు.మాట్లాడుతూ. వారు మన పెన్షనర్ల పట్ల చూపిన ఆదరణ సేవలుచిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోషేక్, వలీజాన్,వెంకటేశ్వరరావు మిట్టపల్లి పుల్లారావు, యస్.పిచ్చిరెడ్డి, జీవి.కృష్ణారావు,తదితరులుపాల్గొన్నారు.మేనేజర్,వెంకటరెడ్డిమాట్లాడుతూ వా.తననుగుర్తించి వీడ్కోలు తెలియజేసిన పెన్షనర్లకుకృతజ్ఞతాభివందనలుతెలియజేస్తూ ఏ శాఖలో పనిచేసినా బ్యాంకుసంబంధించిన సలహాసహాయసహకారాలు అందిస్తానన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు....

## – మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై –02:**
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సరి చేస్తూ, పేదలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో పొన్నెకల్లు నుండి నర్సింహాపురం వయా పొన్నేకల్ చెరువు వరకు 2 కోట్ల 53 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పొన్నేకల్ గ్రామంలో (18) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను స్థానిక ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏదులాపురం నుండి గొల్లగూడెం రోడ్డు వయా ఆదిత్య నగర్ లింకు రోడ్డు వరకు 88 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు, ఏదులాపురం నుండి గొల్లగూడెం– ముత్తగూడెం జెడ్పీ రోడ్డు వరకు 83 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన వచ్చిందని, పేదలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతులకు సంబంధించి సుమారు కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇల్లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోయిన (42) మంది భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా ప్రభుత్వం తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో కోటి 46 లక్షల రూపాయలతో అనేక సీసీ రోడ్లు పూర్తి చేసుకున్నామని, 45 కోట్ల రూపాయలతో తరుణి హాట్ లో సమీకృత కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు ఏదులాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ త్వరలో పూర్తి చేసుకోనున్నామని అన్నారు. ఏదులాపురం ప్రాంతంలో అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు వాగులో డ్యామేజ్ జరిగిన ఇండ్లకు బదులుగా పేదలకు ఇంటి పట్టాలు అందిస్తున్నామని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తునామని, రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు సహాయం అందించామని, 50 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్ తో విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు సంవత్సరానికి 3 వేల 700 కోట్లు ఖర్చు చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తామని అన్నారు. ఇంది రమ్మ ఇండ్లను దశల వారీ గా పూర్తి స్థాయిలో అర్హుల కు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.







# నానో డిఏపి, నానో యూరియాను పై పాటుగా వాడాలి

## –డీలర్లు నాణ్యమైన విత్తనములు,ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలి

## – మధిర మండలంలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య





**మధిర సూర్య మేజర్ న్యూస్**
రైతులందరూ నానో డిఏపి, నానో యూరియాను పై పాటుగా వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనములు,ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకు అందించాలని తెలిపారు. నిబంధనలను పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించి రైతులతో పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రయోజనాలను ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పచ్చిరొట్ట వాడకం వలన భూమిలో నత్రజని భాస్వరం పొటాష్ నిలువలు పెరుగుతాయని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉంటుందని పచ్చిరొట్ట వేసి కలియ దున్నడం వల్ల రసాయనక ఎరువులు వాడకం తగ్గుతుందని మరియు భూసారం పెరుగుతుందని వివరించారు. రైతులందరూ నానో డిఏపి, నానో యూరియా పై పాటుగావాడాలని సూచించారు. దానివల్ల నత్రజని



సమర్థవంతంగా పంటలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు మరియు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వివరించారు. ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ , ఆత్మ కమిటీ సభ్యులు గోపాలరావు, డీలర్లు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు

# వేదుల శైలజ మృతికి కారణమైన ఆర్మీ ఉద్యోగిని కఠినంగా శిక్షించాలి.

## –టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరాజ్ సంఘం సభ్యుడు పులుగుజ్జు జగదీష్ గదీష్ డిమాండ్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
భారత రక్షణ శాఖ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న వ్యక్తి ఆర్మీ శాఖకు కళంకం తెచ్చాడు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన పులుగుజ్జు ఉపేందర్ కవిత దంపతులకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని మహబూబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామానికి చెందిన ఏదుల సంపత్ తో వివాహం జరిపించారు. ఎంతో అన్యోన్యంగా ఉన్న శైలజ సంపత్ దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. ఎంతో సంతోషంగా వారి జీవితం గడిచే సమయంలో పిండిప్రోలు గ్రామానికి చెందిన, శైలజ క్లాస్ మెంట్ కాంపాటి శ్రీరామ్ చనువుగా మాట్లాడి శైలజ అమాయకత్వాన్ని ఆర్మీ ఉద్యోగ అయినా శ్రీరామ్ ఆసరాగా చేసుకుని ఆమెని లొంగపరచుకొని శారీరకంగా వాడుకుంటూ పచ్చని కుటుంబంలో చిచ్చు లేపాడు. ఇటీవల శైలజను తీసుకొని అతను సుదీర్ఘ ప్రాంతాలను తిప్పుతూ భర్తకు పిల్లలకు కుటుంబ సభ్యులకు తీవ్ర మనోవేదను గురి చేశాడు పెద్దమనుషుల సమక్షంలో కాంపాటి శ్రీరామ్ కు పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోకుండా నిత్యం శైలజకు ఫోన్లు చేస్తూ వాట్సాప్ లో తనతో సన్నితంగా ఉన్న ఫోటోలు పంపిస్తూ కుటుంబ సభ్యులను బెదిరిస్తూ వచ్చాడు ఇట్టి గ్రామంలో శైలజను మందలించగా సుమారు వారం రోజుల క్రితం ఎలకల పేస్టును సేవించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న శైలజను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా పరిస్థితి విచమించటంతో మహబూబాద్ తరలించారు. మంగళవారం రాత్రి 1:30 సమయంలో శైలజ తుది శ్వాస విడిచింది. శైలజ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసి శైలజ మృతికి కారణమైన కాంపాటి శ్రీరామను ఆర్మీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శైలజ కుమారులకు న్యాయం చేయాలని టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మత్స్యశాఖ సంఘ సభ్యుడు పులుగుజ్జు జగదీష్ డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com



# రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ అడిగితే అక్రమ అరెస్టులా?

## -విద్యార్థుల ఆకలి కేకలు, ఆర్తనాదాలు వినపడవా ముఖ్యమంత్రి..





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

అనంతరం డిగ్రీ కళాశాల ఎస్ ఆర్ బిజీ యార్ ప్రాంతంలో విద్యార్థులతో మనోహరం చేయడం జరిగింది.. తుమ్మల క్యాంప్ ఆఫీస్ వైపు వెళ్తున్న క్రమంలో అరెస్టు చేయడం జరిగింది..ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్...ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఇచ్చిన 72 గంటల కాలేజీల బంద్ మొదటిరోజు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. విద్యార్థులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.... ఈ సందర్భంగా .పి డి ఎస్ యుఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థులు ఆకలి కేకలు, ఆర్తనాదాలు వినాలని హితవు పలికారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణిచి వేస్తామనుకుంటే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతు ందన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా విద్యార్థులకు చేసింది శూన్యమన్నారు. రియంబర్స్మెంట్ విడుదల కాక బడ్జెట్ కాలేజీ లన్ని మూసువేతకు గురవుతున్నాయని వాటి స్థానాల్లో కార్పొరేట్ డిగ్రీ కాలేజీలు వస్తున్నాయన్నారు. వీటిల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. వీటి ద్వారా డిగ్రీ విద్య పేద విద్యార్థులకు అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ర్యాంకుతో సంబంధం లేకుండా ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ ప్రొఫెషనల్ విద్యా చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తి రియంబర్స్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరానికి కాలేజ్ అకౌంట్లో రియంబర్స్మెంట్ వేస్తామని ముందే డబ్బులు కట్టించుకుంటున్నారని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు రేవంత్ రెడ్డి సర్కార్ పాల్పడుతుందన్నారు.

వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు. ఉదయ్ కిరణ్అజయ్ సందీప్ అనిల్ గోపి పాల్గొన్నారు పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తను.

---

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల

## -రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై -02:**

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రిబుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మిం చనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికా హారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయా లని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతు ందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఖమ్మం రూరల్ ఏసీపి కార్యాలయం,రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి













**ఖమ్మం రూరల్ మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నూతన కార్యా లయం మరియు ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవ నాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ఏసీపిలు తిరుపతిరెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

# కపాలివారిచందుమొబైల్స్ నుప్రారంభించిన :- పువ్వాళ్ళదుర్గాప్రసాద్



**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**

వైరా శ్రీ కోదండ రామాలయం కాం ప్లెక్స్ నందు నూతనంగా ప్రారంబి స్తున్న కాపాలి వారి చందు మొబైల్స్ షాప్ ను చీఫ్ గెస్ట్ గా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాటా ్లడుతూ బుధవారం వైరా రామాలయం కాంప్లెక్స్ నందు నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించి వ్యాపార ప్రారంభోత్సవానికి నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ మీ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని, వ్యాపారంలో ఎలాంటి ఒడిదుడుకో లేకుండా వ్యాపారం సజావుగా సాగాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తునానన్నారు. సందర్భంగా యాజమాన్యానికి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి అభినందించారు. ఈ కార్యక్ర మంలో వారితో పాటు బోళ్ళ గంగారావు, పణితి శ్రీను, పల్లపు కొండ లు, పమ్మి అశోక్, తోటకూర గోపి, పణితి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, షేక్ రహీం (పండు), తేలవత్ రవి, కొమ్ము భాస్కర్, పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి... ఫోక్సో కేసు నమోదు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన సంఘటనలో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బుధవారం యువకుడు పై ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఒక గ్రామంలో మూడో తరగతి చదువుతున్న బాలిక ఆడుకుంటుండగా లక్ష్మీకాంత్ చూశాడు. బాలికను తన ఇంటి వెనకకు తీసుకువెళ్లి లైంగిక దాడికి ఆ బాలిక ఏడ్చుకుంటూ జరిగిన ఘటనను తల్లికి చెప్పింది. ఆమె పోలీ సులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వైరా ఏసిపి అబ్దుల్ రెహమాన్ గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించారు. మైనర్ బాలిక కావడంతో లక్ష్మీకాంత్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదైనట్లు తెలిపారు.

# గోదావరి వరదల పై ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం

**-రేషన్ డీలర్లు హాజరు, -పలుశాఖల అధికారులు గైరాజర్**

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలి , - తహశీల్దార్ మణిధర్**





**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-**
మండలంలో వర్షాకాలంలో వరదలతో సంభవించే ప్రమాదాలని అరికట్టేందుకు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో అశ్వాపురం తహసీల్దారు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గోదావరి పరివాహక గ్రామాల్లో , లోతట్టు గ్రామాల్లో వరదలతో వచ్చే ప్రమాదాలు ఎలా నివారించాలో అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి, ఏ.డి.ఏ తాతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరదలతో వచ్చే ప్రకృతి విపత్తుల నుండి ప్రజలను ఎలా కాపాడాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అధికారిలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రస్తుతం సోషల్ మీడియా అందుబాటులో ఉండడటంతో అన్ని శాఖల అధికారులతో ఒక గ్రూప్ ఏర్పాటు చేస్తామని దానిలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సహకారం కావాలన్న గ్రూప్ లో పోస్ట్ చేయాలని కోరారు. అంతేకాకుండా 10 పడవలు అందుబాటులో ఉంటాయని, పునరావాస కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రతి నిత్యం గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని వరద ముంపు ప్రాంతపు గ్రామాలలో అత్యవసర పరిస్థితుల్లో అధికారులు చేరుకునే లోపు వారికి సహాయ చర్యలు సకాలంలో అందించలేరని, తప్పనిసరిగా గ్రామస్తులతో పాటు, అధికారులు తోఆయా ప్రాంతాలలో ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకొని ఎప్పటికప్పుడు వరద ఉధృతి, సమాచారం అందిస్తూ అందుబాటులో ఉంటే సకాలంలో సహాయక చర్యలు ముమ్మరం చేయవచ్చని ఆయన అన్నారు. వరద బాధితులకు సర్వం కోల్పోయి ఉంటారని వారికి పునరవస కేంద్రాలలో భోజనంతోపాటు, సరి అయిన వసతులు ఏర్పాటు చేయటానికి అధికారుల సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు.

**-ఐదు శాఖల అధికారులు గైహాజర్.**

అశ్వాపురం రైతు వేదికలో ముందస్తుగా వరదల సహాయక చర్యలపై తహసిల్దార్ ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి, అతి ముఖ్యమైన శాఖలు, విద్యుత్ , పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్, అటవీ శాఖ ఆర్ అండ్ బి అధికారులు ఈ సమావేశానికి గైరాదర్ అయ్యారు. ముంపు ప్రాంతాలలో తక్షణమే స్పందించాల్సిన ప్రధానమైన విశాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాకపోవటంతో వారిపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ,ఎంపీడీవో ముత్యాలరావు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, ఎస్సై మధు ప్రసాద్,ఎంఈఓ వీరస్వామి, ఇంచార్జ్ ఏవో చటర్జీ,ఐసిడిఎస్ పిఓ రేణుక, విజిఎస్, ఏపీఎం సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**
పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

## సిపిఐ 2టౌన్ ఏరియా కార్యదర్శిగా సాంబ శివారెడ్డి ఎన్నిక

ఖమ్మం (సూర్య బ్యూరో):



సిపిఐ 2టౌన్ ఏరియా కార్యదర్శి గా ఏకగ్రీవంగా యానాల సాంబ శివారెడ్డి ని మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈరోజు స్థానిక గిరిప్రసాద్ భవన్ లో నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి బోడ వీరన్న, షేక్. సైదా అధ్యక్ష వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి దండి. సురేష్ సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక పార్టీ నిర్మాణం ప్రజా సమస్యలపై పోరాటాలు పార్టీ విస్తరణకు పనిచేస్తూ వస్తున్నా యానాల సాంబ శివారెడ్డి కి 3వ సారి ఏకగ్రీవంగా ఎంపిక చేయటం జరిగింది. సహాయ కార్యదర్శి గా బోడ. వీరన్న, షేక్. సైదా ను ఎన్నుకున్నారు. ఈసమావేశం లో నగర కార్యదర్శి షేక్. జనీమియ, మున్సిపల్ కార్పొరేటర్, బిజి. క్లైమేట్, మేకల. శ్రీనివాసరావు పాల్గొనారు.

## వైరాలో ఘనముగా అక్కిశెట్టి రవితేజ జన్మదిన వేడుకలు.

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**



వైరా నియోజకవర్గ కేంద్రంల ఏబీఎన్ ఛానల్ రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ జన్మదిన వేడుకలను రాజకీయ ప్రముఖులు జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధ ాన కార్యదర్శి కట్ల రంగారావు ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ ను ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీరంశెట్టి సీతారా ములు,రేచర్ల పుల్లయ్య, రేచర్ల నాగేశ్వరరావు రేచర్ల విశ్వనాథం ,రేచర్ల వెంకటేష్, సయ్యద్ అన్వర్ పాషా,బండ్ల కృష్ణయ్య, కురిసేటి వెంకటేశ్వర్లు, కొల్లా చక్రి, రావూరి అజయ్,వైరా జర్నలిస్టులు ఎపూరి రాజారావు,ఎక్కిరాల శ్రీనివాస్,గద్వాల రవీందర్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పెరుగుతున్న ఆదరణ

**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ పెరిగిన విద్యార్థుల సంఖ్య**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలొ గత సంవత్సరంతొ పోల్చితే ఈ సంవత్సరం పాఠశాలలొ చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మినర్సయ్య పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతొ గ్రామంలో నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అందిస్తున్న ఉత్తమ విద్య ద్వారా సాధించిన ఫలితాలకు ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారని తెలిపారు. తమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నంద్రు గురుమూర్తి తన ఇద్దరు కుమారులు ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. గత సంవత్సరం పెద్ద కుమారుడు నిశాంత్ తమ పాఠశాలలో 7 నుండి 10వ తరగతి వరకు మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి 10 పరీక్షా ఫలితాల్లో 563 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడని పేర్కొన్నారు. గురుమూర్తి చిన్న కుమారుడు సన్నీ ని 7వ తరగతిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారన్నారు. మండల పత్రికా విలేకరుల పిల్లలు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉత్తమ బోధనను గుర్తించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సంవత్సరం వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని, తల్లితండ్రులు ఆశించిన స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతామని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

## రాజీవ్ నగర్ కాలనీలో ఇంటింటి సర్వే

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**



మండలపరిధిలో ఒడురంగాపురం సబ్ సెంటర్ పరిధిలోని హ్యాబిటేషన్ రాజీవ్ నగర్ కాలనీ లో డాక్టర్ తేజస్విని, డాక్టర్ దేవేందర్,సబ్ యూనిట్ అధికారి జితు రామ్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే,ఆంటీ లార్వా, పైరిత్రం స్ప్రేయింగ్, ఆరోగ్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త బి శంకర్, బి రామ్ రెడ్డి, జి ఉమారాణి, పాండురంగాపురం సబ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**



వర్షాలతో వాగులు ప్రవహిస్తున్నందున ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని మండల తాసి ల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ జీవిఎస్ నారాయణ, ఎస్సై రఫీ కోరారు.గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో పలు చోట్ల వాగులు ఉధృతిగా ప్రవహిస్తున్నాయి. జన్నారం, అరికాయ లపాడు మధ్య నిమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మండల అధికారులు ఆ వాగుకు ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంగా ఏర్పాటు చేశారు. పలుగ్రామాల సమీపంలోని వాగులలోనికీ గణనీయంగా చేరుకుంటున్నది. అల్పపీడనం, రుతుపవనాల ప్రభావంతో వర్షం కురుస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 9 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### జేఏసీ నాయకుల పిలుపు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు పేర్కొన్నారు.బుధవారం కొత్తగూడెం ఏరియా జీకే ఓ సి,ఏరియా స్టోర్‌లో ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి గోపు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్‌లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ జి వీరస్వామి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, టిబిజికేఎస్ కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపశమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పేద పెడచెవిన పెడుతుందని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా, యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు.మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్ లో ఉందన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమౌంట్ నుండి రిక్వైరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్‌గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మె జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, గట్టయ్య, విజయగిరి శ్రీనివాస్, గడప రాజయ్య, ఎండి గౌస్, సంధ్య బోయిన శ్రీనివాస్, నటరాజ్, మోహన్, విప్లవ్ , భీముడు, గడల నరసింహారావు, పి.వి. లక్ష్మీనారాయణ, హీరాలాల్, విజయ్, కొమరయ్య , పోశం శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

### పి.డి.ఏస్.యు ఆధ్వర్యంలో ప్రదర్శన... 72 గంటల విద్యాసంస్థల బంద్.







**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్‌న్యూస్)-** పి.డి.ఏస్.యు రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా పెండింగ్‌లో ఉన్న రూ 7200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని బుధవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిగ్రీ,పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల విద్యాసంస్థల బంద్ చేసారు. తదనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఏస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నేటికీ రూ 7200 కోట్ల విద్యార్థుల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చకుండా బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్నారన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా బకాయిలను గత బి.అర్.ఏస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయలేదని,పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని 72 గంటల బందును విజయవంతం చేయాలని, బకాయిలు విడుదల చేయకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని , లెని యెడల పి.డి.ఏస్.యు దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు ప్రేమ్, నాయకులు అంజలి, రవళి, అనురాధ, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఐలోకి భారీ చేరికలు

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు సిపిఐ పార్టీని ఆదరిస్తున్నారని కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జామలా తండా గ్రామపంచాయతీలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ నాయకత్వం లో సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో నుండి సిపిఐ పార్టీలోకి భారీ చేరికలు చేరారు.పార్టీల చేరిన వారికి ఎస్ కే షాబీర్ పాషా ఎర్ర కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇబ్బందులు వస్తే వారి తరపున అండగా నిలబడే పార్టీ ఒక్క సిపిఐ పార్టీ తప్పితే గాని మరొకటి లేదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు, వీధిలైట్లను పూర్తి చేస్తున్నామని, త్రాగునీరు, సాగునీరు అందించి అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సుజాతనగర్ మండల సిపిఐ మండల కార్యదర్శి దగ్గు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు రైతు సంఘం నాయకులు తాళ్లూరు పాపారావు, ధర్మారావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంపిటిసి మూడు గణేష్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి మాచినపల్లి రాము జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం

### చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా అందజేత



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్ష్యంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మిత్రుడు మాచినపల్లి రాము జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని శేఖర్ బాబు అన్నారు. బుధవారం .స్థానిక పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎస్కే సైదాబీ కుమార్తె ఎస్కే సమీరా బాసర ట్రిపుల్ ఐఐటీ లో మూడవ సంవత్సరం చదువుకుంటుంది. ఆమె పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా విద్యార్థి తల్లికి రూ 10వేలు అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయంనీ అన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం రూ 10వేలు సహాయం అందజేయడం చాలా సంతోషకర అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సాయిబాబా ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ.మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు శనగరపు శ్రీనివాస్ రావు. కొంగర అప్పారావు దాసరి శంకరన్న.వనపర్ల. జకరయ్య. రామడుగు రామాచారి. దన గాలి పద్మ, భాను, దాసరి లక్ష్మి. ఎస్కే. సైదాబి. హాసనా బి తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్‌లో కొత్త చేరికలు





### ఈనెల 9న జరిగే సమ్మెలో బిఎంఎస్ పాల్గొనదు

### ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసి సభ్యులు పి. మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ గంధం సతీష్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా బిఎంఎస్ యూనియన్‌లో కొనసాగుతున్న చేరికలతో ప్రేరితమై, ఓవర్‌మన్ భూక్య రాజేష్, ఫిట్టర్ ధరావత్ నాగేశ్వరరావు, జనరల్ అసిస్టెంట్లు మాలోత్ సుధాకర్, బి. కృష్ణ, ఏ. మోహన్ తదితరులు బిఎంఎస్‌లో చేరారు. వారికి పి. మాధవ నాయక్, టి.ఎస్. పవన్ కుమార్ యూనియన్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు.అనంతరము మైన్ మేనేజర్ శ్యాం ప్రసాద్‌కి నూతనంగా బిఎంఎస్‌లో చేరిన వారిని పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసి సభ్యులు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ ఈనెల 9న కొన్ని కార్మిక సంఘాలు రాజకీయ ఉద్దేశాలతో పిలిచిన దేశవ్యాప్తంగా సమ్మెలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) పాల్గొనదని స్పష్టం చేశారు.దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్‌లుగా రూపుదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటిలో వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020లను బిఎంఎస్ స్వాగతించిందని పేర్కొన్నారు.ఈ కోడ్‌ల ద్వారా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన హక్కు, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు.ఇతర రెండు కోడ్‌లైన ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ 2020, ఒక్యూపషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020లో కొన్ని సవరణలు అవసరమని పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతున్నప్పటికీ, మరింత లోతుగా చర్చించి వీలైనంత త్వరగా సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజకీయ ప్రయోజనాల కోణంలో కొన్ని కార్మిక సంఘాలు ఈనెల 9 సమ్మెకు పిలుపునిస్తున్నప్పటికీ, బిఎంఎస్ కార్మికుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అందుకే కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరిచి ఆ సమ్మెలో పాల్గొనరాదని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), మొగిలిపాక రవి (ఏరియా ఉపాధ్యక్షుడు), గంధం సతీష్ (జాయింట్ సెక్రటరీ), ఉదయ్(కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ), ఇనుపనూరి నాగేశ్వరరావు, అల్లి ప్రకాష్, రంజిత్, బి. రాజేష్, డి. నాగేశ్వరరావు, ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క స్థానిక ఎన్నికలలో మనదే విజయం కావాలి

**- బహిరంగ సభను విజయవంతం చేయండి .**

**- మహబూబాబాద్ స్థానిక ఎమ్మెల్యేలుతో ,ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సభకు సంబంధించి మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో బుధవారం నాడు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సమావేశమైనారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎమ్మెల్యే మట్ట మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున జరిగే ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలను కోరారు. బహిరంగ సభకు చేసిన ఏర్పాట్లు పైన స్థానిక నాయకులతో కలిసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి భారీగా ప్రజా ప్రభుత్వం కీ ముద్దతు తెలుపుతూ వేలాది గా ప్రజలు తరలిరావాలని ఆదేశించినారు.అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు అందరు కలిసి పని చేసి ప్రతి ఒక్క స్థానిక ఎన్నికలలో మనం మాత్రమే విజయం సాదించాలి అని సూచన చేసినారు. పేదలకి అనగరిన వర్గాలకి పెద్ద పీట వేసి క్యాస్ట్ సెన్సేషన్ చేస్తున్న ఒకే ఒక్క ప్రభుత్వం మన ఇందిరమ్మ ప్రభుత్వం అని కావున పెద్దలు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సభకు కృతజ్ఞతగా ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు మీ కష్టం ఫలితం వొచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం లో మీ



అందరికి సమూచిత స్థానం కల్పించి, న్యాయం చేస్తారు అని తెలియజేసి రాష్టంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలని ప్రతి ఇంటికి చెర వేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి అని అదే విధంగా సోషల్ మీడియా లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం తిప్పికొట్టాలి అని కార్యాకర్తలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డోర్నకల్ ఎమ్మెల్యే ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు , మహబూబాబాద్ పార్లమెంట్ కాన్సెన్సీ టీపీసీసీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు ,ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య , టిపిసిసి జనరల్ సెక్రెటరీ బేబీ స్వర్ణ కుమారి ,నాగ సీతారాములు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**- ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదవ తేదీన 9 కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కోట్లాదిమంది పాల్గొనబోతున్నారని దాని నిమిత్తమే ఆశా కార్యకర్తలు సత్తుపల్లి మండలం గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి అవినాష్ కి సమ్మె నోటీస్ అందించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీమ్ వర్కర్లకు కార్మికులుగా గుర్తించి కనీస వేస్తున్న 26,000 ఇవ్వాల నీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ. పిఎఫ్. సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై పని భారం పెరిగిందని అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ఒకొకటిగా ప్రైవేట్ గుత్తాధిపతులకు అమ్మేస్తున్నారని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కే శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ ఏబు. ఆశా కార్యకర్తలు. శారద . జమ్మయ్యమ్మ. జయమ్మ. రాజేశ్వరి. చంద్రకళ. జ్యోతి. రాధా పాల్గొన్నారు

# విద్యా రంగాన్ని కాపాడుకోవాలి

**- హామీలు అమలు చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలి.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలి టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జడ్పీహెచ్ వియ్యం బంజర పాఠశాలలో గురువారం టిజి యుటిఎఫ్ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వం జనరల్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. టి ఎస్ యుటిఎఫ్ పెనుబల్లి మండల శాఖ అధ్యక్షులు జి. వీరస్వామి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పిఆర్సీ నివేదికను 01-06-2023 నుండి అమలు చేయాలని పెండింగ్ బిల్లులను డిఎ లను విడుదల చేయాలని పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని హామీలు నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు. కేజీబీవీ, యుఆర్ఎస్,ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమ్మెకాలపు వేతనం చెల్లించాలని అన్నారు. గురుకుల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు. బడ్జెట్ లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని, ఎన్ ఈ పి 2020 ని రద్దు చేయాలని అన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక



పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. 50 పైబడిన విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఇదేవిధంగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వివి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కె .రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంకు పరామర్శ

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ భూక్యా వీరభద్రంకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు మోకాలుకు తీవ్రమైన గాయమైంది. వైద్యం అనంతరం వైరా సుందర నగర్ లో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్దినేని కోటయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, రూరల్ మండల పార్టీ నాయకులు మల్లయ్య తోపాటు వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ తదితరులు పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమంలో రావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కోటయ్య జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సీనియర్ జర్నలిస్ట్ పెంటమళ్ల కోటయ్య జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, రేఖా బద్రి,వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు,మేకల వెంకటేశ్వర్లు,యడవల్లి నాగరాజు,మారగాని అంజయ్య,కడియాల నరేష్, కె.నాగరాజు, మారగాని నాగయ్య. యడవల్లి అనిల్,తోళ్ల సురేష్,గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి కళాశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**-విద్యార్థులతో చర్చించిన అడిషనల్ కలెక్టర్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై2)తెలంగాణ ప్రభుత్వ కళాశాలను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం తనిఖీ చేశారు. కళాశాల అవరణం కలియతిరిగారు. కళాశాలలో బోధన తీరుతెన్నులపై విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలో సమస్యలు, మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోస్ట్‌మెట్రిక్ వసతి గృహంలో ఉంటూ కళాశాలకు వస్తున్న విద్యార్థులను భోజన వసతి, త్రాగునీరు విషయమై అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో సింగరేణి సంస్థ మంజూరు చేసిన నిధులు రూ. 30లక్షలతో జరుగుతున్న మరమ్మతులపై ఆరా తీశారు. కళాశాలకు ఇంటర్ బోర్డు మంజూరుచేసిన రూ. 20.50 లక్షల తో చేపట్టబోయే పనులకు ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం భజ్యాతండా గ్రామపంచాయతీలో పర్యటించి పారిశుద్ద్యంను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదనపు కలెక్టర్ వెంట డీఆఈవో రవిబాబు, ఎంపీడీవో జీ.సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్,ఎంఈవో దుగ్గిరాల జయరాజు, కళాశల ప్రిన్సిపాల్ విజయకుమారి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు తేళ్ల శ్రీనివాస్‌కు పితృవియోగం

-ఘనంగా నివాళ్లు అర్పించిన జర్నలిస్టులు నాయకుల...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లికి జూలై 2) మృతి చెందిన ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్ తండ్రి గేటుకారేపల్లికి చెందిన తేళ్ల వెంకటేశ్వర్లు(93) బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించటంతో మృతి చెందాడు. ఆయనకు భార్య తేళ్ల రాములమ్మ, ఇద్దరు కుమారులు తేళ్ల శ్రీనివాస్, హోంగార్డు తేళ్ల వీరనాగేశ్వరరావు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌లు ఫోన్‌లో పరామర్శించారు. తేళ్ల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, దమ్మాలపాటి ప్రసాద్, కారేపల్లి మండల జర్నలిస్టులు సందర్శించి నివాళ్లు అర్పించారు. నివాళ్లుఅర్పించినవారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, సహాయకార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీనారాయణ, అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, ముక్కా వెంకటేశ్వర్లు,సొసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు ఉన్నారు.

## ఖమ్మం నగర పాలక సంస్థ వరదల నివారణ మందస్తు చర్యలు బోట్లు సిబ్బంది సిద్ధం





సూర్య ప్రతినిధి, ఖమ్మం

వర్షాల నేపథ్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ ముందస్తుగా పలు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా వరదలు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల రక్షణకు బోట్లను, అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచి వరదల వల్ల ప్రభావితమయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ బోట్లను ఉంచేందుకు బోట్లతో ట్రైల్ రన్ నిర్వహించారు. రెస్క్యూ టీమ్‌లను సమన్వయంతో పని చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది

## సింగరేణి తహసీల్దార్ బదిలీ..

-డీటీ కృష్ణయ్యకు ఇంచార్జీ తాసిల్దార్ బాధ్యతలు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై2)సింగరేణి తహసీల్దార్ సోమనబోయిన సంపత్‌కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న సింగరేణి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ సుమారు 17 నెలలు పాటు తహసీల్దార్‌గా బాధ్యతల నిర్వహించి సొంత జిల్లా మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. తహసీల్దార్ బదిలీ కావటంతో సింగరేణి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య కు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు.

## వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తా

-మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ 'బండారు'



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

బోనకల్ లోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెటింగ్ అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారం నరసింహారావు పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్ లో ఓపెన్ ప్లాట్ ఫామ్ లు, ప్రహరీ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, గోడౌన్ ల మరమ్మత్తులు తదితర మౌలిక సదుపాయాలు, నిర్వహణ అంశాలపై మార్కెటింగ్ అధికారులతో చర్చించారు. మార్కెటింగ్ డీఈఈ ఎల్లేష్, కార్యదర్శి చంద్రశేఖర్ లు గిడ్డంగుల అభివృద్ధికి సంబంధించిన అంచనాలు వేసి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండుసార్లు బోనకల్ లోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డు ను సందర్శించడం జరిగిందని, మండలంలోని రైతులకు పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకునే విధంగా మార్కెట్ సబ్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అట్టి విషయాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మార్కెట్ సబ్ యార్డు అభివృద్ధికి ప్రణాళికలను తయారు చేసేందుకు అధికారులతో రావడం జరిగిందన్నారు. మార్కెట్ సబ్ యార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రైతులకు ఎల్లప్పుడూ సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అందుకు నిదర్శనమే పంటలో పెట్టుబడికి రైతు భరోసా తో తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, బోనకల్, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వట్టికొండ రామకృష్ణ, అనుమోలు వెంకటేష్, నాయకులు భద్రు నాయక్ మార్కెటింగ్ సిబ్బంది సిహెచ్ బాలాజీ, భార్గవ్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుంది

-ప్రజలంతా కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారు

-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.మండలం లోని అప్పలనరసింహాపురం లో తెలంగాణ జాగృతి నాయకురాలు అనిత తండ్రి నల్లబోతు నరసింహారావు ఇటీవల మృతి చెందాడు. కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి ని తెలియచేశారు.ఈ సందర్భంగా ఆమె విలేకర్ల తో మాట్లాడుతూ... తెలంగాణ లో కాంగ్రెస్ హామీలు అమలు చేయటంతో విఫలం కావటంతో ప్రభుత్వం పై వ్యతిరేకత కనిపిస్తుందని అన్నారు.అందుకే ప్రతీ గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 90 మందికి పైగా విద్యార్థులు చనిపోయారని అన్నారు.కెసిఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేదు నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు చిన్నారులకు రక్షణ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఫుల్ వీల్స్ తో బీ టి (తారు)రోడ్డు మీద తిరిగితే ఎంతటి వారైన సరే శిక్షార్హులే



కల్లూరు సూర్య న్యూస్ జూలై 2 :

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖరీఫ్ పనులు ప్రారంభమైనందు వలన వరి పొలాలలో దమ్ము చేస్తున్న రైతులు బిటి రోడ్డుపై దమ్ము చక్రాలతో తిరిగితే ఎంతటి వారైన శిక్ష అర్హులేనని కల్లూరు మహిళా ఎస్సై డి హరిత మీడియా సమావేశంలో వెల్లడించారు బీటి రోడ్డుపై ట్రాక్టర్ ఫుల్ వీల్స్ తో తిరిగితే క్రిమినల్ కేసులు తప్పవని ట్రాక్టర్‌యజమానులను డ్రైవర్లను ఎస్సై డి హరిత బుదవారం వారికి పోలీస్ స్టేషన్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి హెచ్చరించారు మండల పరిధిలోని యర్రబోయినపల్లి లింగాల, చెన్నూరు, వాచ్యనాయక్ తండ, రఘునాథ్ బంజర్ ,చంద్రు పట్ల, బత్తులపల్లి, పేరువంచ ,ముచ్చవరం, పాయపూరు, చెన్నూరు లింగాల పెద్దకోరుకొండి వెన్నవల్లి చిన్నకోరుకొండి తాళ్లూరువెంకటాపురం తెలగవరం మర్లపాడు తదితర గ్రామాలలో ఖరీఫ్ సీజన్ వరి నాట్లుప్రారంభమైనందున ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్డుపై తిరిగి బీటీ రోడ్లు ధ్వంసం చేస్తున్నందున ఇప్పటికే నిఘా పెట్టామని దొరికితే ఎలాంటి వారినైనా వదిలేది లేదు అని ఆమె స్పష్టం చేశారు కోటాను కోట్ల రూపాయలతో బీటీ రోడ్లను ఏర్పాటు చేసి ట్రాక్టర్ ఫుల్ వీల్స్ ల వల్ల కోట్ల రూపాయలు విలువ చేస్తే రోడ్లు కరాబ్ అవుతున్నాయని ఆమె అన్నారు ఇప్పటికే చెరువులు వ్యవసాయ బోరులు నేల బావులు ఆయకట్టు పరిధిలో వరినాట్లు ప్రారంభమైనందున రైతులు డ్రైవర్లు రోడ్లు ధ్వంసం చేయకుండా ప్రతి రైతు పోలీస్ వారికి సహకరించాలని ఆమె తెలిపారు.

# మీడియా ముసుగులో రెచ్చిపోతే...బరాబర్ పదింతలు దాడి చేస్తాం

**-బ్లీచింగ్ కూడ డబ్బులు ఇవ్వలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉంది, -మంత్రులంతా దుకాణాలు తెరిచి... కమీషన్లు దండుకుంటున్నారు, -కాంగ్రెస్ పై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయింది..., -కేసీఆర్ ను మళ్లీ సీఎం ను చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు, -బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాతా మధుసూధన్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మీడియా ముసుగు లో ఇష్టం వచ్చినట్లు గా రెచ్చిపోయి వ్యక్తి స్వేచ్ఛ ను హరిస్తే...చూస్తు ఊరుకోమని... బరాబర్ గా పదింతలు దాడి చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్' హెచ్చరించారు.మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు.రాష్ట్రంలో కొంత మంది మీడియా ముసుగులో తెలంగాణ ఆత్మగౌరవం ను దెబ్బతీసేలా రేటింగ్ కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మీడియా విష ప్రచారం వెనక సీఎం రేవంత్ రెడ్డి కుట్ర ఉందని అన్నారు. తీరు మారకపోతే మరింత దాడులు చేయక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. కనీసం పంచాయతీలలో బ్లీచింగ్ చల్లి ఎందుకు డబ్బులు లేక కార్యదర్శులు అప్పులు తీసుకురాలేక సెలవులు పెట్టి వెళ్తున్నారని అన్నారు. డాక్టర్కు డీజిల్ కూడా పోయింది దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. అధికారం కోసం ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అమలు చేయలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మంత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులు మాత్రం కమిషన్ల కోసం దుకాణాలు చేశారని అన్నారు. పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని అన్నారు. కాగ్ నివేదిక చూస్తే వీధి పాలన అర్థమవుతుందని అన్నారు. కెసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులు తప్ప వీరు కొత్తగా తెచ్చిన ప్రాజెక్టు ఏమీ లేవన్నారు. కనీసం కాలవలలో చట్ట మట్టి కూడా తీయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి దివాలా కోరు మాటలతో తెలంగాణ పరువు పోతుందని అన్నారు. వర్షాకాలం సీజన్ కాబట్టి వార్ షెడ్యూల్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టిఆర్ఎస్ ను విమర్శించడానికి తప్ప అభివృద్ధి వైపు మరల లేదన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ను సీఎంగా చేయాలని సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,కోటి సైదారెడ్డి, నంబూరు సత్యనారాయణ మరికంటి వేణుబాబు, తన్నీరు సత్యనారాయణ, కామధన ప్రవీణ్,మాదాసు ఆదామ్,సోడేపొంగు ప్రశాంత్,అనగాని నరసింహారావు,ఎలమంద, ఉదయ్,నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం పై అప్రమత్తత

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ప్రీ-మాన్సూన్ చర్యల ప్రణాళిక మ ప్రస్తుత శానిటేషన్ కార్యక్రమాలపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ జవాన్లు పాల్గొన్నారు. సమీక్షలో కింది ముఖ్య అంశాలపై దృష్టి కేంద్రీకృషించాలని చెప్పారు1. డ్రైనేజీల డీసిల్టింగ్: వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు నగరంలోని అన్ని డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయాలని, మురుగు నీటి నిల్వలు కాకుండా ఉండేందుకు సిల్ట్ తొలగింపు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.2. ఇంటింటి చెత్త సేకరణ:ప్రతి వార్డు, ప్రతి వీధిలో 100% ఇంటింటి చెత్త సేకరణ అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకుండా పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. 3.వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తత:తక్కువ ఎత్తు ప్రాంతాలు వరదలకు లోనయ్యే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జవాన్లు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.4. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు5 పర్యవేక్షణ:నిత్యం జీవీపీలపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, అక్కడ చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రతను నిర్వహిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# JNTUH ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు మోక్షం ఎన్నడు

**-విద్యార్థుల వెతలు తీరేది ఎప్పుడు, -జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి**

**-ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి కి వినతి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు మోక్షం ఎన్నడని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం రూరల్ మండలం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జేఎన్టీయూ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ. %జీచీఖఃు%పాలేరు (మద్దులపల్లి) లో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలకు సొంత భవనాలు మరియు రెగ్యులర్ ఫ్యాకల్టీ, ల్యాబ్స్, గ్రంథాలయం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు ఖమ్మంలో గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేశారు కానీ అప్పటి పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారు పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం (మద్దులపల్లి) గ్రామానికి వారు తీసుకెళ్లి అక్కడున్నటువంటి %ఘుణాూ% స్టడీ సర్కిల్ భవనాన్ని ఇంజనీరింగ్ కళాశాలకు కేటాయించడంతో విద్యార్థులు ఎలాంటి సౌకర్యాలు లేని భవనాలు ను కేటాయించడంతో విద్యార్థులు అక్కడ చదవలేక విద్యను మధ్యలోనే ఆపేస్తూ ఇంటికి వెళ్తున్న దుస్థితి ఉందన్నారు ఇంజనీరింగ్ అంటే టెక్నికల్ రంగానికి సంబంధించిన విద్య కావడంతో అసౌకర్యాల మధ్యన విద్యను అభ్యసిస్తున్నారు. సుమారుగా ఒక్కొక్క క్లాస్ రూమ్కు వచ్చి 80 మంది విద్యార్థులు ఉండడంతో అదే క్లాస్ రూమ్స్ మరియు వాటినేహాస్టల్ కూడా ఉపయోగించుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సుమారుగా ఇప్పటికే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు కేటాయించిన భవనంలో 300 నుంచి 400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్త విద్యార్థులు వస్తారు వారు వారి పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారుసొంత భవనాలను రెగ్యులర్ ప్రొఫెసర్లు లేకపోవడం వలన విద్యార్థుల ఫెయిల్యూర్ శాతం ఎక్కువగా ఉ ంది అని అన్నారు కళాశాల నుంచి మహిళా వసతిగృహం కిలోమీటర్ దూరం ఉండడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పాలేరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికైనా దృష్టి సారించి ఇంజనీరింగ్ విద్యార్థులకు సొంతభవనాలు నిర్మించి పూర్తిస్థాయి ప్రొఫెసర్లు, ల్యాబ్స్ ను నియమించాలి ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది లేనియెడల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ మనోజ్ వంశి గోపి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఓ వరం

**-మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆధారమవుతుందని నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు అన్నారు.పైనంపల్లి గ్రామ నివాసి పేరం నరసమ్మ కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 25వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య,యడవల్లి సైదులు,మారగాని గోవర్ధన్,పేరం నాగరాజు,సురేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు.

# భూక్య వీరభద్రంను పరామర్శించిన సీపీఎం రూరల్ నాయకులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ టంతో కాలు విరిగింది.వైరాలో విశ్రాంతి తీసుకుంటున్న భూక్య వీరభ ద్రంను బుధవారం ఖమ్మం రూరల్ సీపీఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,మండల నాయకులు మల్లయ్య,వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం పంచాయతీ పరిధిలోని మారెమ్మ తల్లి ఆలయం వద్ద గల శ్రీ లక్ష్మీ మారెమ్మ తల్లి ఫంక్షన్ హాల్లో ఈ నెల 5,6వ తేదీల్లో జరిగే సీపీఎం ఖమ్మం రూరల్ మండల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,యర్రా శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ క్లాస్ లు బోధిస్తారని తెలిపారు.మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు,శాఖ సభ్యులు తప్పనిసరిగా హాజరై క్లాస్ లను జయప్రదం చేయాలని కోరారు.ప్రతి ఒక్కరు సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండాలని కోరారు.ప్రకటన తెలిపిన వారిలో సీపీఎం మండల నాయకులు నంద్ర ప్రసాద్,పొన్నెకంటి సంగయ్య,పీ. మోహన్ రావు, నం దిగామ కృష్ణ,సుమతీ,గాయత్రీ,కొప్పుల ఉపేందర్,భూక్య నాగేశ్వరరావు ఉన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు - సీజనల్ వ్యాధులు పై తీసుకొనవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ప్రకృతి వైపరీత్యాలు, వరదలను ఎదుర్కొవడానికి అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల దమ్మాయిగూడెం గ్రామం లోని రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వరదలు సమయం, ముందు, తర్వాత తీసుకోవలిసిన జాగ్రత్తలను వివరించారు. గతంలో వరదల వల్ల ప్రభావితం అయిన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి. గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వివరములు నమోదు చేయాలి . గ్రామస్థాయిలో ఉండే సిబ్బంది అందరూ వారి కార్యస్థానంలో అందుబాటులో ఉండాలి.. గ్రామస్థాయిలో ఉండే అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆపదమిత్ర సభ్యులు, ఎన్.జి.ఓ. సభ్యులు, మత్స్యకారులు మరియు గజ ఈతగాళ్లు తదితరులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి. . వాతావరణ పరిస్థితులపై జిల్లా నుంచి వచ్చే తాజా సమాచారం ఎప్పటికప్పుడు గ్రామస్థాయి / మండల స్థాయి వాట్సాప్ గ్రూప్ నందు పోస్ట్ చేయవలెను. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులు మరియు పంటకాలువల నీటి ప్రవాహం తదితరములు పర్యవేక్షిస్తూ గ్రామస్థాయి మరియు జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలి . పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అక్కడ త్రాగునీరు మరియు మరుగుదొడ్లు పరిశీలన చేసి ఏర్పాట్లు చేయాలి. నీరు నిల్వ ఉన్న వాడకంలో లేని బావులు మరియు గుంతల్లో మత్స్య శాఖ వారిచే గంబుషియా చేపలను తెప్పించి వదలవలెను . విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలి . వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మందులు నిల్వ ఉంచుకోవాలి. పోలీస్ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి గ్రామస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలి. ఏదైనా అత్యవసర ప్రకృతి వైపరీత్యం సంభవించినచో యన్.డి.ఆర్.యఫ్. / యస్.డి.ఆర్.యఫ్. సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చేవరకు వేచి చూడకుండా మండల స్థాయిలో (20) నిపుణులను అందుబాటులో ఉంచాలి .పశు వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. ప్రతి గ్రామంలో మైక్ సెట్ అందుబాటులో ఉంచుకోవాలి . క్షేత్రస్థాయిలో పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలి .ముందుగా వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలి. పారిశుద్ధ్య మెటీరియల్ సిద్ధంగా ఉండాలి.ఇప్పటి నుండే గ్రామపంచాయతీల పరిధిలోని అంతర్గత రహదారులు, డ్రైన్స్ శుభ్రపరచవలెను. వాడకంలో లేని బావులను గుర్తించి వాటిని గ్రావెల్ తో నింపాలి. ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచాలి. గంబుషియా చేపల కొరకు వెరా మత్స్య శాఖ వారికి ఇండెంట్ ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ నందు పరిసరాలు మరియు పైకప్పులను వర్షపు నీరు సజావుగా వెళ్లేలా శుభ్రపరచవలెను, అట్టి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా కంపోస్టు షెడ్ నకు తరలించాలి.ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి. గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి. మంచినీటి ట్యాంకులు, చేతిపంపుల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.క్లోరినేషన్ చేసి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలి. టైర్ షాపులు యజమానులకు ముందస్తుగా టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని నోటీసులు జారీ చేయాలి. అతిక్రమించిన వారిపై జరిమానా విధించాలి. కొబ్బరి బోండా షాపులు, నాన్ వెజ్ షాపుల నిర్వాహకులతో మాట్లాడి వ్యర్థాలను డంపింగ్ యార్డు వద్దకు వారే స్వయంగా తరలించేలా నోటీసులు జారీ చేయాలి. ఎటువంటి సీజనల్ మరియు అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలు ఎప్పటికప్పుడు నివారించాలి .వరదలు మరియు విపత్తులకు సంప్రదించవలసిన ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ : 1077 ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, మహీధర్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయానికి వేదికగా ప్రియదర్శిని కళాశాల

## -విజయోత్సవంగా ప్రియదర్శినిలో గ్రాడ్యుయేషన్ డే

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**







ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది. విద్యార్థులు తాము సాధించిన విజయాన్ని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులతో కలిసి జరుపుకున్నారు.కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను ఆశీర్వదిస్తూ, వారి భవిష్యత్తు ప్రణాళికలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గ్రాడ్యుయేషన్ డే అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మైలురాయని, ఈ గొప్ప రోజు మీ అందరికి హర్షోత్సాహాలను తెచ్చిపెట్టాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని, మీరు నాలుగేళ్ల పాటు చేసిన కృషికి ఇది ఫలితంగా నిలుస్తుందని, ఈ విద్యా ప్రస్థానం ఇప్పుడు ఒక కొత్త జీవనప్రయాణానికి నాంది కావడం ఎంతో గర్వకారణమని, మీరు ఇక్కడ పొందిన జ్ఞానం, నైపుణ్యం మరియు విలువలు మీ భవిష్యత్తును నిర్మించడంలో బలమైన పునాది అవుతాయని, మీరు ఎలాంటి రంగంలోనైనా ఎదిగినా, సమాజానికి సేవచేసే భావనను ఎప్పుడూ మరిచిపోవద్దని, విజయం పొందడమే కాదు, మంచి వ్యక్తిగా ఎదగడం కూడా ముఖ్యమని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, మీరు కలలు కనండి, వాటిని సాధించేందుకు కృషి చేయండి. విజయం అనేది కేవలం లక్ష్యాన్ని చేరుకోవడం మాత్రమే కాదు, మీ విలువలతో పాటు జీవించడమే అని, ఈ విద్యాసంస్థ నుండి మీరు తీసుకెళుతున్న నైపుణ్యం, నైతికత, మరియు ఆత్మవిశ్వాసం మీ భవిష్యత్తును వెలుగులోకి నడిపిస్తాయని నమ్మకంగా చెప్పగలనని, మీరు ఎక్కడ ఉన్నా, ఏ రంగంలో పనిచేసినా, మీ విశ్వాసం, శ్రమ, మరియు ప్రతిభతో మీరు చుట్టూ ఉన్నవారికి స్ఫూర్తిగా నిలవాలని, 2025 బ్యాచ్ విద్యార్థులు అత్యుత్తమంగా ప్రతిభ చూపించి అకడమిక్ పరంగా మరియు ప్లేస్‌మెంట్ పరంగా ఎన్నో గొప్ప విజయాలను సాధించడం జరిగిందని, విద్యార్థుల కృషి, పట్టుదల, లక్ష్యసాధనతో పాటు, మా అధ్యాపకులు మరియు విభాగాధిపతుల అంకితభావంతోనే ఇవి సాధ్యమయ్యాయని తెలిపారు.అకడమిక్ డైరెక్టర్ శ్రీ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే మీ జీవితంలోని అత్యంత మధురమైన, గర్వకారణమైన ఘట్టమని, మీరు జీవితంలో ముందుకు సాగేటప్పుడు సరికొత్త సవాళ్లు ఎదురవుతాయని కానీ మీరు ఇక్కడ పొందిన శిక్షణ, విలువలు, మరియు ఆత్మవిశ్వాసం వాటిని అధిగమించడంలో సహాయపడతాయని, మిమ్మల్ని చూసి భవిష్యత్తు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని, మీరు ఎక్కడ ఉన్నా, మా కళాశాల పేరు ప్రతిష్ఠాత్మకంగా నిలవాలని, సమాజానికి, దేశానికి మీ సేవ ద్వారా మీరు గొప్ప మార్గదర్శకులుగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం %డ% ఎ ఐ డి విభాగాధిపతి ఎం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి దాసరి రమేష్, హ్యూమానిటీస్ మరియు సైన్సెస్ విభాగాధిపతి గండు కుమారస్వామి, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పోతుల విజయలక్ష్మి, అధ్యాపకులు, మరియు విద్యార్థులు మార్గదర్శక ప్రసంగాలు అందించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేయడం, మెరిట్ అవార్డుల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కళాశాల వాతావరణం విద్యార్థుల ఆనందభరిత నాదాలతో ప్రతిధ్వనించింది. విద్యార్థులు తమ జీవితంలోని ముఖ్య ఘట్టాన్ని ఘనంగా జరుపుకున్న ఈ వేడుక, అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి కై జూలై 17 న రైలు రోకో

## -బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కవిత

**ఖమ్మం (సూర్య బ్యూరో)**



42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు మంజూరుకు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఈనెల జులై 17న రాష్ట్రవ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని పరామర్శించడానికి ఖమ్మం నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ,వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మరణం బిఆర్ఎస్ పార్టీ కి జిల్లాకు తీరని లోటు అని వారి కుటుంబంలోని నెలరోజుల ముందు వారి సోదరుడు చనిపోవడం బాధాకరమని,మదన్ లాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయనీ రైతులకు రైతు భరోసా ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకుంటుంది కానీ కొంతమంది రైతులు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ,వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా ఆడిందనీ విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలో హామీ ఇచ్చారనీ,42 శాతం బి సి రిజర్వేషన్ నమోదు అయిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడికి ఈ నెల 17 న రైలు రోకో పిలుపునిచ్చామని బిసి రిజర్వేషన్ ను కేంద్ర నొప్పించే బాధ్యత నూతనంగా నూతనంగా ఎన్నిక కాబడిన బిజెపి అధ్యక్షుడిదేనని అన్నారు.ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా...ఈ నెలల 17న జరిగే రైలు రోకు ఖమ్మం జిల్లా ప్రజలు అత్యధిక మంది పాల్గొని, మద్దతు ఇవ్వాలనీ కోరారు. మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందనీ,వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమ కేసులు పెడుతున్నారనీ, బనకచర్ల నీళ్ల విషయంలో జిల్లా ముగ్గురు మంత్రులు మాట్లాడాలనీ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించాలని, అక్రమ కేసుల గురించి కాదన్నారు.ఈ నెల 17 తారీకు జరిగే రైలు రోకో లో ప్రతి బీసీ బిడ్డ పాల్గొనాలనీ పిలుపునిచ్చారు

# పేదవాని సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం!

**– ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

నిరుపేదల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మండల పరిధిలోని రాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరాలు తీర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అన్ని రంగాల్లో దివాలా తీయించారని చివరకు కృష్ణ, గోదావరి జలాల్లో వాటాను కూడా ఆంధ్ర రాష్ట్రానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. అందిన కాడికి రాష్ట్ర సంపదను దోచుకు తిన్నారని విమర్శించారు. అలాంటివారు మళ్లీ నీతులు చెప్తున్నారని దాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని అందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజలకు చేసిన మేలు ఒక్కటి కూడా లేదని అన్నారు. అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర వ్యవసాయ



కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, బావ్ సింగ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ డి హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మాజీ ఎంపీపీ సరిరామ్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు చెల్లా మల్లయ్య.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నరసింహ నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు. మద్దినేని రమేష్. గుగులోతు రవి. బానోత్ ధాన్య నాయక్. చిన్నబోయిన వీరబాబుకురసం రాధమ్మ. కోట రమణ. లకావత్ రాములు. పరిమిశెట్టి సాంబయ్య. ఓరుగంటే యుగంధర్. ఉబ్బని రాములు.తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం పై అప్రమత్తత

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ప్రీ-మాన్సూన్ చర్యల ప్రణాళిక మ ప్రస్తుత శానిటేషన్ కార్యక్రమాలపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ జవాన్లు పాల్గొన్నారు. సమీక్షలో కింది ముఖ్య అంశాలపై దృష్టి కేంద్రీకృషించాలని చెప్పారు1. డ్రైనేజీల డీసిల్టింగ్: వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు నగరంలోని అన్ని డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయాలని, మురుగు నీటి నిల్వలు కాకుండా ఉండేందుకు సిల్ట్ తొలగింపు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.2. ఇంటింటి చెత్త సేకరణ:ప్రతి వార్డు, ప్రతి వీధిలో 100% ఇంటింటి చెత్త సేకరణ అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకుండా పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. 3.వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తత:తక్కువ ఎత్తు ప్రాంతాలు వరదలకు లోనయ్యే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జవాన్లు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.4. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు5 పర్యవేక్షణ:నిత్యం జీవీపీలపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, అక్కడ చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రతను నిర్వహిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# స్వామివారి ఆలయం వద్ద వనమహోత్సవ కార్యక్రమం

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:–**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో బుధ వారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశముల మేరకు స్వామి వారి దేవస్థానము నందు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ వనమహో త్సవ కార్యక్రమములో భాగంగా దేవాలయ ప్రాంగణము నందు మామిడి,రావి, ఉసిరి,వేప,మారేడు మొదలగు మొక్కలు నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ఆలయ ప్రధాన అర్చ కులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,పర్యవేక్షణ అధికారి కే విజయ కుమారి,అర్చకులు చక్రధర్,కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి,మస్తాన్, కొండ,మారుతీ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మార్కెట్ యార్డ్ ను పరిశీలించి మార్కెట్ కమిటీ చైర్మన్ - బండారు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**



ఎర్రుపాలెం మార్కెట్ యార్డును మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం సందర్శించి పరిశీలి ంచారు.మార్కెట్ యార్డులో ఉన్న మౌలిక సదుపాయాలు, యార్డు నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు మార్కెట్ యార్డు ను అభివృద్ధి చేయడానికి చైర్మన్ మరియు పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులతో మార్కెట్ యార్డ్ ను పరిశీలించి అంచనాలను తయారు చేయుటకు అధికారులు కొలతలను తీసుకున్నారు.యార్డులో ఉన్న మౌలిక సదుపాయాలను యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు. ఈ కార్యక్రమంలో అను మోలు వెంకటకృష్ణారావు, కడియం శ్రీనివాస్ రావు, నాగిరెడ్డి,ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, రాజీవ్ గాంధీ,కంచర్ల వెంకట నరసయ్య, దేవరకొండ శ్రీను,మొగిలి అప్పారావు,షభష్, బాజీ,బుర్ర నారాయణ, కోటపాటి తిరుమలరావు, రామకృష్ణ,దేవరకొండ రవి, అధికారులు,గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు రైన్ కోట్లు వితరణ

**కల్లూరు సూర్య న్యూస్ జూలై 2 :**





మున్సిపాలిటీ పరిధిలో విధులను నిర్వర్తిస్తున్న ప్రతి కార్మికునికి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఈ రెయిన్ కోట్లు వితరణ చేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు అనంతరం మున్సిపాలిటీలో విధులను నిర్వహిస్తున్న ప్రతి కార్మికులు మాట్లాడుతూ గడుస్తున్న ఈ రెండు రోజులు నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు మాకు ఈ రైన్ కోట్లు ఇచ్చి మా ప్రతి కార్మికుల్ని ఆదుకున్న పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండ్ చైర్మన్ (అధినేత) ప్రవీణ్ కు ముందుగా ప్రతి ఒక్కరు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు కార్మికులు తెలిపారు ఎన్నడూ లేని విధంగా ప్రవీణ్ జన్మదిన సందర్భంగా మాకు ఈ రైన్ కోట్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నట్లుగా వారు వారి వారి ఆనందాలను వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,పోట్రు కిరణ్ కాటేపల్లి రజనీకాంత్ కొత్తపల్లి వెంకటి ఖమ్మం పార్టీ రమేష్ కొరకొప్పు ప్రసాదు ఏనుగుల అంజి ఖమ్మంపాటి బసవయ్య మోదుగు రమేష్ నయీమ్ గద్దె నరేష్ ఖమ్మంపాటి పుల్లారావు బాలకృష్ణ బండారుపల్లి నాగేశ్వరరావు పోట్రు అభిమానులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్.జే.సి కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ కుటుంబాన్ని పరమార్శించడానికి ఖమ్మం వచ్చిన బి.ఆర్. ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,ఎస్.బి.ఐ.టి విద్యాసంస్థల అధినేత ఆర్.జే.సి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఓ వరం

**–మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆధారమవుతుందని నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు అన్నారు.పైనంపల్లి గ్రామ నివాసి పేరం నరసమ్మ కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 25వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య,యడవల్లి సైదులు,మారగాని గోవర్ధన్,పేరం నాగరాజు,సురేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు.

# భూక్య వీరభద్రంను పరామర్శించిన సీపీఎం రూరల్ నాయకులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ టంతో కాలు విరిగింది.వైరాలో విశ్రాంతి తీసుకుంటున్న భూక్య వీరబ ద్రంను బుధవారం ఖమ్మం రూరల్ సీపీఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,మండల నాయకులు మల్లయ్య,వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు.